www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
26 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



2

## ఏనుగు సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ ప్రచారం



# 'సిరీస్' భూములను మింగిన సుధీర్ రెడ్డి

## 36 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మేసిన ఎమ్మెల్యే..

- భూపందేరంలో మంత్రి కేటీఆర్ కు భాగస్వామ్యం
- 'దేవిరెడ్డి' మళ్లీ గెలిస్తే ప్రైవేట్ భూములూ మిగలవ్..
- భావి తరాల బాగు కోసం సుధీర్‌రెడ్డిని ఓడించండి
- ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి
- ఈ గడ్డ బిడ్డకు ఒక్కసారి అవకాశమివ్వాలని పిలుపు
- సుధీర్‌రెడ్డిపై కబ్జాల వెబ్ 'సిరీస్' తీస్తామని వెల్లడి

**ఎల్బీనగర్, విశాల భారతి:** బీఆర్ఎస్ అభ్యర్థి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి , మున్సిపల్ మంత్రి కేటీఆర్ అండదండలతో 'సిరీస్‌కంపెనీ' ప్రభుత్వ భూములను మింగేశారని ఎల్బీనగర్‌బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. శనివారం ఎల్‌బీనగర్‌లోని మాల్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఆయన ప్రెస్‌మీట్‌నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సిరీస్ భూములను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మింగేశారని ఆరోపించారు. సిరీస్‌భూముల నేపథ్యాన్ని ఆయన మీడియాకు వివరించారు. '1965లో ఆనాటి ప్రభుత్వం ఇండస్ట్రియల్‌కింద ఎల్బీనగర్‌సమీపంలో 'సిరీస్' కంపెనీకి 36 ఎకరాల 16 గుంటల ల్యాండ్‌కేటాయించింది. 3 సర్వే నంబర్లు9/4, 9/1, 49/13 సదరు భూమిని కేటాయించింది. అయితే సదరు భూమిని సిరీస్ కంపెనీ యాజమాన్యం .." ఇండస్ట్రీ కాదు.. ప్రైవేట్‌భూమి" అని అమ్మాలని ప్రయత్నం చేస్తే.. కోర్టు 2017 లో అందులో వ్యాపారం చేసుకోవాలే తప్పా.. అమ్మడానికి వీల్లేదు"అని తీర్పునిచ్చింది. అంతకు ముందు 2003లోనే జిల్లా కలెక్టర్ కూడా ఎన్‌వోసీ ఇవ్వడానికి తిరస్కరించారు. 2009 లో నాలా కన్వర్షన్ కోసం నేటి బీఆర్ఎస్‌నేత మర్రి జనార్ధన్‌రెడ్డి, కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు చేంజ్ ఆఫ్ ల్యాండ్‌యూజ్‌కింద నాలా కన్వర్షన్‌కోసం ప్రయత్నం చేశారు. 2009 నుంచి అలా ప్రభుత్వ భూమిగానే పెండింగ్‌లో ఉంది. కానీ 2018లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ మారగానే.. 36 ఎకరాల ప్రభుత్వ స్థలంపై కన్నేసిన సుధీర్‌రెడ్డి .. మున్సిపల్‌మంత్రి కేటీఆర్‌తో మిలాఖత్‌అయ్యి ప్రముఖ రియల్‌ఎస్టేట్‌కంపెనీకి అమ్మేశారు.' అని ఆరోపించారు.

పేదల ఆత్మగౌరవ ఇండ్ల కోసం ఎల్బీనగర్ నియోజకవర్గంలో లేని ప్రభుత్వ స్థలాలు.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మంత్రి కేటీఆర్‌అమ్ముకోవడానికి ఎలా వచ్చాయని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. 'ఎల్బీనగర్ సమీపంలో వేల కోట్ల రూపాయలు విలువజేసే సిరీస్ కంపెనీ భూములను అమ్మలేదు' అని చెప్పే ధైర్యం సుధీర్‌రెడ్డి కి ఉందా అని సవాల్‌విసిరారు. పేదలకు గూడు కోసం వెంటనే వెళ్లి పీకేసే.. బీఆర్ఎస్‌పెద్దలు నియోజకవర్గంలో వందల

..మిగతా 2 లో



బోడుప్పల్ లో కొనసాగుతున్న

## కాంగ్రెస్ హవా

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో 11వ వార్డు నుంచి భారీగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో చేరిన నాయకులు .

4



## పటాన్ చెరులో పరుగులు పెడుతున్న ఏనుగు

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున తుర్కయంజాల్‌లో రోడ్ షో ఉంటుందని తెలిపారు.

6



## రాజ బొల్లారం తండాలో ఇంటింటి ప్రచారం

- జెడ్పీటిసి శైలజ విజయ నంద రెడ్డి
- అభివృద్ధిని చూసి అభ్యర్థికి ఓటేయండి
- ఎంపీటీసీ మాలోత్

5



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఓటమి భయం

- పటాన్ చెరులో బీఎస్పీ గెలుపు ఖాయం
- నోట్ల కట్టలతో ఓట్లు కొనాలని చూస్తుండు
- అక్రమాల నుంచి అమీన్ పూర్ కు విముక్తి కల్పిస్తా
- పటాన్ చెరు బిఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్
- అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం

**పటాన్ చెరువిశాలభారతి :** బహుజనలంతా ఏకం కావడంతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఓటమి భయం మొదలైందని పటాన్ చెరు బిఎస్పి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ నవ్యనగర్, టీచర్స్ బృందావన్ కాలనీ, ఏఆర్ బృందావన్ కాలనీ, శాంతన్ గ్రీన్ హోమ్స్, ప్రణీత్ పనోరమ, శంకర్ గ్రీన్ హోమ్స్, జన్మభూమి కాలనీ, లక్ష్మి నివాస్, ఆక్సిస్ పాపా హోమ్స్, నరేంద్ర నాగర్ కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, లాలా భాయ్ కాలనీ, సన్ వే ఓపస్, వేదిరి టౌన్ షిప్, హెచ్ఎంటీ కాలనీ, ఆర్టీసి కాలనీ, పిజేఆర్ కాలనీ, మారుతి

..మిగతా 3 లో



# బీజేపీ తోనే మాదిగలు

- ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ
- టీఎమ్మార్పీఎస్ వేషాలు, తమాషాలు బతుకుదెరువు కోసమే

**విశాలభారతి,కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,మాదిగలు, మాదిగ ఉప కులాలు భారతీయ జనతా పార్టీ వైపే నిలిచి ఉన్నారని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ తెలిపారు. కొద్దిమంది టీఎమ్మార్పీఎస్,మాల జాక్ నాయకులు కులంలో చిచ్చు పెట్టేందుకే అధికార పార్టీ టిఆర్ఎస్ కు మద్దతు తెలిపి తమబతుకులుగడుపుతున్నారని ఎద్దేవ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ ని ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు కష్టపడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు కోసం అడిగినా లాభం లేకపోవడంతో,గతంలో జాతి బిడ్డలు కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ పై కెక్కి తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా బలిదానం చేసిన పోరాట యోధులు ఎమ్మార్పీఎస్ బిడ్డలు. అదిగాక పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని 2017 నాఎస్సీ

..మిగతా 2 లో



# 'సిరీస్' భూములను మింగిన సుధీర్ రెడ్డి

## 36 ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్మేసిన ఎమ్మెల్యే..



- భూపందేరంలో మంత్రి కేటీఆర్ కు భాగస్వామ్యం
- 'దేవిరెడ్డి' మళ్లీ గెలిస్తే ప్రైవేట్ భూములూ మిగలవ్..
- భావి తరాల బాగు కోసం సుధీర్‌రెడ్డిని ఓడించండి
- ఎల్‌బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి
- ఈ గడ్డ బిడ్డకు ఒక్కసారి అవకాశమివ్వాలని పిలుపు
- సుధీర్‌రెడ్డిపై కబ్జాల వెబ్ 'సిరీస్' తీస్తామని వెల్లడి

**ఎల్బీనగర్, విశాల భారతి:** బీఆర్ఎస్ అభ్యర్థి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి , మున్సిపల్‌మంత్రి కేటీఆర్ అండదండలతో 'సిరీస్‌కంపెనీ' ప్రభుత్వ భూములను మింగేశారని ఎల్బీనగర్‌బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి ఆరోపించారు. శనివారం ఎల్‌బీనగర్‌లోని మాల్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సిరీస్‌భూములను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మింగేశారని ఆరోపించారు. సిరీస్ భూముల నేపథ్యాన్ని ఆయన మీడియాకు వివరించారు. '1965లో ఆనాటి ప్రభుత్వం ఇండస్ట్రియల్‌కింద ఎల్బీనగర్‌సమీపంలో 'సిరీస్' కంపెనీకి 36 ఎకరాల 16 గుంటల ల్యాండ్ కేటాయించింది. 3 సర్వేనంబర్లు 9/4, 9/1, 49/13 సదరు భూమిని కేటాయించింది. అయితే సదరు భూమిని సిరీస్ కంపెనీ యాజమాన్యం .."ఇండస్ట్రీ కాదు.. ప్రైవేట్ భూమి" అని అమ్మాలని ప్రయత్నం చేస్తే.. కోర్టు 2017 లో అందులో వ్యాపారం చేసుకోవాలే తప్పా.. అమ్మడానికి వీల్లేదు"అని తీర్పునిచ్చింది. అంతకు ముందు 2003లోనే జిల్లా కలెక్టర్ కూడా ఎన్‌వోసీ ఇవ్వడానికి తిరస్కరించారు. 2009 లో నాలా కన్వర్షన్‌కోసం నేటి బీఆర్ఎస్‌నేత మర్రి జనార్ధన్‌రెడ్డి, కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు చేంజ్ ఆఫ్‌ల్యాండ్‌యూజ్‌కింద నాలా కన్వర్షన్ కోసం ప్రయత్నం చేశారు. 2009 నుంచి అలా ప్రభుత్వ భూమిగానే పెండింగ్‌లో ఉంది. కానీ 2018లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ మారగానే.. 36 ఎకరాల ప్రభుత్వ స్థలంపై కన్నేసిన సుధీర్ రెడ్డి .. మున్సిపల్‌మంత్రి కేటీఆర్‌తో మిలాఖత్ అయ్యి ప్రముఖ అనే రియల్ ఎస్టేట్‌కంపెనీకి అమ్మేశారు.' అని ఆరోపించారు.

పేదల ఆత్మగౌరవ ఇండ్ల కోసం ఎల్బీనగర్‌నియోజకవర్గంలో లేని ప్రభుత్వ స్థలాలు.. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మంత్రి కేటీఆర్ అమ్ముకోవడానికి ఎలా వచ్చాయని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. 'ఎల్బీనగర్‌సమీపంలో వేల కోట్ల రూపాయలు విలువజేసే సిరీస్ కంపెనీభూములను అమ్మలేదు' అని చెప్పే ధైర్యం సుధీర్‌రెడ్డి కి ఉందా అని సవాల్‌విసిరారు. పేదలకు గూడు కోసం వెంటనే వెళ్లి పీకేసే.. బీఆర్ఎస్‌పెద్దలు నియోజకవర్గంలో వందల ఎకరాలు కబ్జాచేశారని ఆరోపించారు. ఎల్బీనగర్‌లోని ప్రభుత్వ భూములను కొల్లగొట్టడానికి సుధీర్‌రెడ్డి కేసీఆర్, కేటీఆర్‌కు ఏజెంట్‌గా మారారని మండిపడ్డారు. అందుకే సుధీర్‌రెడ్డిపై మంత్రి కేటీఆర్‌ఎక్కడ లేని ప్రేమ ఒలకబోస్తున్నాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్ మాట మాటకు ఎల్‌బీనగర్‌కు రావడానికి ఇదే ప్రధాన కారణమన్నారు.

**సుధీర్‌రెడ్డి ఆగడాలకు అంతు లేదు..**

ఓ వైపు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, అతడి అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తుండగా, మరోవైపు సుధీర్‌రెడ్డి అత్తమామలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.19 లక్షలు, సుధీర్‌రెడ్డి ఆఫీస్‌లో పనిచేసే సిబ్బందికి డబుల్ బెడ్‌రూంలు ఇస్తూ నియోజకవర్గ ప్రజల నోట్లో మట్టి కొడుతున్నాడని మండిపడ్డారు. విపక్ష పార్టీల అభ్యర్థులను '420' అంటున్న సుధీర్‌రెడ్డి అసలైన '420', చీటర్ అని రంగారెడ్డి మండిపడ్డారు. 2018లో తనకు కేటాయించిన ఎల్‌బీనగర్ సీటును సుధీర్‌రెడ్డి డబ్బు సంచులతో కొనుగోలు చేశాడని మండిపడ్డారు. తాను సుధీర్‌రెడ్డి మాదిరిగా నీచపు రాజకీయాలు చేయనని, నిబద్ధతతో కూడిన రాజకీయాలు మాత్రమే చేస్తానన్నారు. అందువల్లనే ఎలాంటి పదవిలో లేనప్పటికీ గత 16 ఏండ్లుగా ప్రజలతో మమేకమై ఉంటున్నానన్నారు. సుధీర్‌రెడ్డి మాత్రం పదవుల కోసం, అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసం ప్రజలను మోసం చేశాడన్నారు. సిరీస్ భూములను మంత్రి కేటీఆర్ అండదండలతో స్వాహా చేయలేదని నిరూపించే ధైర్యం, నైతికత సుధీర్‌రెడ్డికి లేదన్నారు. తాను కేవలం ఎన్నికల కోసం ఈ ఆరోపణలు చేయడం లేదని, రుజువులతో సహా ప్రజల ముందు ఉంచానన్నారు. తాను సుధీర్‌రెడ్డిపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, ఒకవేళ తన ఆరోపణలు తప్పని సుధీర్‌రెడ్డి నిరూపిస్తే ఎన్నికల బరి నుంచే కాకుండా రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సామ రంగారెడ్డి సవాల్ విసిరారు.

### ఈ సారి గెలిపిస్తే ప్రైవేటు భూములూ ఖతమే..

**నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్నింటినీ స్వాహా చేసిన సుధీర్‌రెడ్డి ఈసారి గెలిస్తే ప్రైవేట్ భూములను కూడా చెరబడతాడన్నారు. సుధీర్‌రెడ్డి అక్రమాలు మరికొన్ని ప్రజల ముందు ఉంచుతానన్నారు. ఒక్క సిరీస్ భూముల విషయంతోనే ఆగకుండా సుధీర్‌రెడ్డి అవినీతి, అక్రమాలను వెబ్‌సిరీస్ మాదిరిగా ప్రజల ముందు ఉంచుతానన్నారు. సుధీర్‌రెడ్డి కబ్జాలు, రౌడీయిజంతో అలసి పోయిన నియోజకవర్గ ప్రజలు ప్రజాస్వామ్య ఎల్‌బీనగర్ కోసం బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, నాయికోటి పవన్‌కుమార్, బీజేపీ నాయకులు గుండా కిరణ్, జగదీశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.**



# ఏనుగు సుదర్శన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలకు వివరిస్తూ ప్రచారం**

**మేడ్చల్, విశాలభారతి:** గుండ్ల పోచంపల్లి బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు ఉశిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒకటో వార్డులోని సుతారగూడలో నాలుగో వార్డులోని ట్రైడెంట్ అపార్ట్మెంట్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ పేద ప్రజలకు ఏ విధంగా కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్ రేషన్ జన్ధన్ ఖాతాలలో 500 రూపాయలు, ఉచిత బియ్యం అందజేశారు. అదే విధంగా మరో ఐదు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుందని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తూ ఇంటింటికి బిజెపి అభ్యర్థికి ఓటు వేయాల్సిందిగా ప్రజలను కోరడం జరిగిందని తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ అమరం సరస్వతి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల కృష్ణ గౌడ్, మున్సిపల్ జనరల్ సెక్రటరీలు వై.అర్జున్, ఎం.మహేష్ బీజేపీ నాయకులు శ్రీనివాస్, శ్రీధర్ వెంకట్, నరేష్, అరుణ్, వినయ్, విక్రమ్, నవీన్, వినోద్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ తోనే మాదిగలు

- ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ
- టీఎమ్మార్పీఎస్ వేషాలు, తమాషాలు బతుకుదెరువు కోసమే



**విశాలభారతి,కంటోన్మెంట్:** కంటోన్మెంట్ నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,మాదిగలు, మాదిగ ఉప కులాలు భారతీయ జనతా పార్టీ వైపే నిలిచి ఉన్నారని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ తెలిపారు. కొద్దిమంది టీఎమ్మార్పీఎస్,మాల జాక్ నాయకులు కులంలో చిచ్చు పెట్టేందుకే అధికార పార్టీ టిఆర్ఎస్ కు మద్దతు తెలిపి తమబతుకులు గడుపుతున్నారని ఎద్దేవ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మార్పీఎస్ ని ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ కోసం అహర్నిశలు కష్టపడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు కోసం అడిగినా లాభం లేక పోవడంతో,గతంలో జాతి బిడ్డలు కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ పై కెక్కి తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా బలిదానం చేసిన పోరాట యోధులు ఎమ్మార్పీఎస్ బిడ్డలు.అదిగాక పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని 2017 నాఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలుపాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముట్టడి కార్యక్రమంలో "ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు భారతి" ప్రాణాలు కోల్పోతూ వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం విదితమే. ఇలా ఎంతోమంది ప్రాణాలను బలిదానం చేస్తేనే,30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ సఫలం అవుతున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆహ్వానం మేరకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని "మాదిగల విశ్వరూప మహా సభ"కు విచ్చేశారు.ఈ సందర్భంలో ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో బిజెపికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలపడం మందకృష్ణ మాదిగ చూపిన దారిలో ముందుకు సాగుతున్నామని వివరించారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ చేస్తున్న పోరాటం చివరి ఘట్టానికి చేరింది. వర్గీకరణ చేసేందుకు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ప్రధాని మోడీ బిజెపి చొరవ చూపడంతో వర్గీకరణ చేయడమే తరువాయి భాగమే అన్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు, బిజెపి మహంకాళి జిల్లా సెక్రటరీ భాగ్యలక్ష్మి, ,డివిజన్ ప్రెసిడెంట్ వార్డ్ మూడు అనురాధ, కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ సునీల్, పండిత్ అంబేద్కర్,ఏఎస్ఓ జయరాజ్, తిరుపతిరావు, బాల నరసింహా, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ వ్యతిరేక కెసీఆర్

**ఓయూ జేఏసీ, టీపీపీఏ అధ్యక్షుడు పార్వతీ భాస్కర్**

**సికింద్రాబాద్,విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి విద్యార్థి నిరుద్యోగ చైతన్య బస్సు యాత్ర కు అనుమతి ఇవ్వక పోవడం హాస్యాస్పదంగా ఉందని ఓయూ జేఏసీ చైర్మెన్, టీపీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు పార్వతీ భాస్కర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగ సమస్య పరిష్కారం అందుతుంది విద్యార్థులు, నిరుద్యోగులు ఎన్నో కేసులు లాఠీ దెబ్బలు తిన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు నిరుద్యోగులకు ఉరితాళ్ల తప్ప ఉద్యోగాలు కరువైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పూలు,పాలు,అలుగడ్డలు అమ్మి కోటీశ్వరులు మారారు,మరి డిగ్రీ లు,పీజీ, పీహెచ్డీలు చేసిన వారికి ఆత్మహత్యలు మిగిలాయి అని భాస్కర్ అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంభం లో 4 ఉద్యోగాలు వస్తే మా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే కాలే యాదయ్య కుటుంభ పాలన చేస్తు నియోజకవర్గ పరిధిలో అరాచకాలు, ఆక్రమణలు రెట్టింపు అయినట్లు ఆరోపించారు. ఈ మధ్యకాలంలో యం ఎన్ సి కంపెనీలు ఎమ్మెల్యే కమిషన్స్ కు కక్కుర్తి పడి స్థానిక నిరుద్యోగులకు మేసం చేసిన ఎమ్మెల్యే యాదయ్య ఓడించాలని కోరారు.కార్యక్రమంలో వడ్డే.శంకర్, శశికాంత్, అనిల్,సాయికుమార్ యాదవ్, మలోతు భవ్ సింగ్, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.




# వివేకానంద విద్యా పథకంతో ఉన్నత విద్యకు చేయూత

- **బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా తోడ్పాటు**
- **ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** బ్రాహ్మణుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం విశేష కృషి చేసిందని విప్ ఆరెకపూడి గాంధీ అన్నారు.నిరుపేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్య కోసం వివేకానంద విద్యా పథకం ద్వారా ఆర్థిక చేయూతను అందించి ఆదుకున్నదన్నారు.శ్రీ వేద వ్యాస సేవా సంస్థ భాగ్యనగర్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు కలగ రాఘవ నేతృత్వంలో బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని మియాపూర్‌లో ని నరేన్ గార్డెన్లో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అభిషేకాలు, సామూహిక సత్యానారాయణ వ్రతాలు,గౌరీ నోము కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ప్రణీత్ సంస్థల అధినేత కామరాజు నరేంద్ర, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, ఆనంద్ సూర్య సహా పలువురు ప్రముఖులతో కలిసి విప్ అరికెపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో ధూప దీప నైవేద్యం పథకం ద్వారా జీర్ణ వ్యవస్థలో ఉన్న ఎన్నో దేవాలయాలకు పునరుజ్జీవం లభించిందన్నారు. గోపన్‌పల్లిలో రూ.500 కోట్ల విలువైన భూమిని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిమిత్తం ఇచ్చిందని, సొంత నిధులతో భవనాన్ని సైతం నిర్మించిందని విప్ గాంధీ పేర్కొన్నారు. బ్రాహ్మణులకు తమ ఆధ్యాత్మిక, దైవిక కార్యక్రమాల నిమిత్తం ఆ భవనం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. బ్రాహ్మణులందరి ఆశీర్వాదం తమ ప్రభుత్వానికి విశేషంగా ఉన్నట్లు తెలిపారు. కార్తీక సమారాధన ద్వారా బ్రాహ్మణ కుటుంబాలన్ని ఒక వేదికపైకి చేరి ఆధ్యాత్మిక వేడుకలను నిర్వహించుకోవటం ఆనంద దాయకమన్నారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ కుటుంబాలకు తాను అన్ని విధాలా అండదండగా నిలుస్తానని విప్ గాంధీ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మూర్తి, సోమయాజులు, శివ, సురేష్ జోషి , వేద వ్యాస సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఓటమి భయం

- **పటాన్ చెరులో బీఎస్పీ గెలుపు ఖాయం**
- **నోట్ల కట్టలతో ఓట్లు కొనాలని చూస్తుండు**
- **అక్రమాల నుంచి అమీన్ పూర్ కు విముక్తి కల్పిస్తా**
- **పటాన్ చెరు బిఎస్పీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**
- **అమీన్ పూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం**




**పటాన్ చెరువిశాలభారతి :** బహుజనలంతా ఏకం కావడంతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఓటమి భయం మొదలైందని పటాన్ చెరు బిఎస్పి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ నవ్యనగర్, టీచర్స్ బృందావన్ కాలనీ, ఏఆర్ బృందావన్ కాలనీ, శాంతన్ గ్రీన్ హోమ్స్, ప్రణీత్ పనోరమ, శంకర్ గ్రీన్ హోమ్స్, జన్మభూమి కాలనీ, లక్ష్మి నివాస్, ఆక్సిస్ పాపా హోమ్స్, నరేంద్ర నాగర్ కాలనీ, పివిఎన్ఆర్ కాలనీ, లాలా భాయ్ కాలనీ, సన్ వే ఓపస్, వేదిరి టౌన్ షిప్, హెచ్ఎంటీ కాలనీ, ఆర్టీసి కాలనీ, పిజేఆర్ కాలనీ, మారుతి హిల్స్, శ్రీధం హిల్స్, కృష్ణ బృందావన్ కాలనీ, త్రిపుర హోమ్స్ కాలనిలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ బహుజన సభండవర్గాల ప్రజలంతా ఏనుగు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. పటాన్ చెరు నియోజకవర్గంలో బిఎస్పీ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నిద్రపట్టడం లేదని ఎద్దేవా చేశారు. బీసీ బిడ్డ నైనా తన ఎదుగుదల ఓర్చుకోలేక, నియంతృత్వ ధోరణితో, అహంకారంతో తాను ఎదగకుండా ఉండేందుకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అనేక కుట్రలు చేశాడని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసిన ప్రజల మద్దతు తన వైపు ఉండడంతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ఏమి చేయాలో పాలు పోవడం లేదని పేర్కొన్నారు. మహిపాల్ రెడ్డి కి ఓటమి ఖరారు కావడంతో దిక్కుతోచని స్థితిలో నోట్ల కట్టలతో ఓట్లనుకొని గెలిచే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. పటాన్ చెరు ప్రజలు తెలివైన వాళ్ళని మహిపాల్ రెడ్డి ఇచ్చే నోట్లు తీసుకొని ఓట్లు మాత్రం బీఎస్పీ పార్టీకి గుద్దుతారని ధీమా వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే అమీన్ పూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తానని వివరించారు. ప్రతి కాలనీని ఆదర్శంగా అభివృద్ధి చేయడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.
అదే విధంగా కాలనిలలో చిన్నారులకు, విద్యార్థుల సృజనాత్మకత పెంపొందించడానికి ప్రత్యేక నాలెడ్జి సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలంతా తనకు కుటుంబ సభ్యుడిగా భావించి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీకి మద్దతు ఇచ్చి ఏనుగు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు పూర్తి మద్దతు తెలిపిన మాల మహానాడు జాక్

**లాస్య నందితను గెలిపిస్తామని మంత్రి తలసాని సమక్షంలో హామీ**




**విశాలభారతి,సికింద్రాబాద్ కంటోన్మెంట్:** మాల జాక్ బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపింది. కంటోన్మెంటులో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందితను గెలిపించేందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని జాక్ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్పల్లి లోబోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి ఇంట్లో నిర్వహించిన సమావేశంకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి సమక్షంలో మాల మహానాడు జాక్, భారత రాష్ట్ర సమితికి పూర్తిస్థాయిలో మద్దతు తెలపడం విశేషం. కాగా మాలల కోసం ప్రత్యేక భవనంతో పాటు 18 డిమాండ్లను సీఎం కెసిఆర్,మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లామని స్పష్టం చేశారు. రైతు బంధు,రైతు బీమా ,రుణమాఫీ,1500కు పైచిలుకు రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు విద్యా బోధన చేయడం ప్రత్యేకమన్నారు. కెసిఆర్ కిట్టు తో పాటు విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు వెళ్లే ఎస్సీ,ఎస్టీ బీసీ విద్యార్థుల కోసం 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత కెసిఆర్ కి దక్కిందని ఈ సందర్భంగా కొనియాడారు. తాజాగా ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటాం, సీఎంగా కెసిఆర్ మూడోసారి పదవి బాధ్యతలు చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన లాస్య నందితను గెలిపించి సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇస్తామన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చేసిన సేవలు మరువలేవని ఆయన వారసత్వాన్ని లాస్య కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాక్ సభ్యులు,స్థానిక నేతలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** దేశంలో అత్యున్నత శాసనం భారత రాజ్యాంగమని, భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజైన నవంబరు 26ను 'భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆచార్య ఏ.నాగేశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌలిదొడ్డిలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీ(మనూ) రాజనీతి శాస్త్ర ఆచార్యులు ఏ.నాగేశ్వరరావు విచ్చేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రాపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రజిత అధ్యక్షతన జరిగిన సదస్సులో విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ఆచార్య ఏ.నాగేశ్వరరావు ప్రసంగించారు. "భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఆగస్టు 29న భారత రాజ్యాంగ పరిషత్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన మరో ఆరుగురు సభ్యులతో కూడిన డ్రాఫ్టు కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కమిటీ ప్రపంచంలోని అన్ని దేశాల రాజ్యాంగాలను,ఆయా దేశాల పరిపాలన విధి విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి మన రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. ఈ రాజ్యాంగాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందని, దానికి రూ.64 లక్షల ఖర్చు చేశారన్నారు. దీనిని 1949 నవంబరు 26న రాజ్యాంగ సభ ఆమోదించిన తరువాత 1950 జనవరి 26వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. అప్పటి నుండి భారతదేశం సర్వ సత్తాక, సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య,గణతంత్ర దేశంగా మారినది. ఆ రోజునే రాజ్యాంగ సభ రద్దయి తాత్కాలిక పార్లమెంటుగా మారిందని పేర్కొన్నారు.1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత క్రొత్త పార్లమెంటు ఏర్పడే వరకు తాత్కాలిక ప్రభుత్వం ఉనికిలో ఉన్నది. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి నపుడు 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 పార్టులు ఉన్నవి. భారత రాజ్యాంగానికి పీఠికను క్లుప్తంగా రూపొందించారు. దీనినే ముందుమాటగా, పరిచయంగా లేదా ఉపోద్ఘాతం అని కూడా అంటారని తెలిపారు.ఈ పీఠిక మన రాజ్యాంగ విధివిధానాలను, మౌలిక స్వరూపాన్ని తెలియజేస్తుందని,పీఠికలో ప్రాథమిక హక్కులు ,ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు ప్రజలకు కవచాలైతే, మిగిలిన విభాగాలు రాజ్యాన్ని తీర్చి దిద్దటానికి అవసరమైన మార్గాలన్నారు.రాజ్యాంగంలో జీవించే హక్కు, చట్టం అందరికి సమానముగా రక్షణ కల్పించే హక్కు, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, లింగ వివక్ష లేకుండా ఉండటం, దోపిడీకి వ్యతిరేకంగా రక్షణ, అల్ప సంఖ్యాకుల రక్షణ, ఆ హక్కులను పొందటానికి అవసరమైతే అత్యున్నత న్యాయస్థానానికి వెళ్ళే ప్రత్యేక హక్కులను కల్పింబడ్డాయి. శాసనములను చేసేటప్పుడు ఏ ఏ విషయాలను దృష్టిలో పెట్టుకోవాలన్నది కూడా ఆదేశిక సూత్రాలలో పొందుపరచారు. అందరికి సమానంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించడం ద్వారా ప్రజల సంక్షేమం పెంపొందించాలని, సంపద ఏ కొద్దిమంది చేతులలో కేంద్రీకృతం కాకుండా అందరికి అందేటట్టు చూడటం, పనివారికి తగిన నిబంధనలు, అందరికి విద్య, ఉపాధి, వైద్యం, ఆర్థిక పరిపుష్టికి అవకాశాలు కల్పించడం, మద్యపానాన్ని నిరోధించి, పౌష్టికాహార పరిస్థితిని మెరుగుపరచడం, జాతి సమైక్యతకు తోడ్పడటం, కుల, మత, ప్రాంతాలకు, లింగ వివక్షకు తావు లేకుండా చూడటం, వృద్ధులకు, వికలాంగులకు, దివ్యాంగులకు రక్షణ కల్పించడం లాంటి అనేకానేక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచడంతో పాటు భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, కేంద్ర, రాష్ట్ర అధికారాలు, విధులు, ఫెడరల్ సిస్టం యొక్క విధి విధానాలను, పరిపాలన ఎలా జరగాలి అనే విషయాలను పొందుపరచడం జరిగింది. దేశం, రాష్ట్రాలలో యంత్రాంగాన్ని ముందుకు నడిపించడం కోసం, కార్యనిర్వాహక, శాసన, న్యాయరంగాల ఏర్పాటును పొందుపరచారు. పార్లమెంటు, శాసనసభలలోని సభ్యులే మంత్రులై, కార్యనిర్వాహక శాఖల విధులను నిర్వహిస్తారు. ఈ మూడు వ్యవస్థలు తమ పరిధులు దాటి ఇతర శాఖలలో జోక్యం చేసుకోవడం మంచిది కాదని రాజ్యాంగంలో పేర్కొన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలైన శాసన, కార్యనిర్వాహణ, న్యాయ వ్యవస్థలు ప్రాథమికంగా స్వతంత్రమైనవి కానప్పటికీ ఒకదానిపై మరొకటి పరస్పరం ఆధారపడి ఉంటాయి. ఈ మూడింటి కంటే రాజ్యాంగమే గొప్పది అని అన్నారు. రాజ్యాంగ చేతివ్రాత ప్రతులను కాలిగ్రాఫిలో ఇంగ్లీష్ మరియు హిందీ భాషలలో ప్రేమ్ బిహారీ నారియన్ రైజాద్ వ్రాశారని తెలిపారు. కాలానుకూలంగా ప్రజావసరాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలనా సౌలభ్యం కొరకు భారత రాజ్యాంగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటి వరకు 106 పర్యాయాలు సవరణలు చేయడం జరిగింది. ప్రస్తుతం రాజ్యాంగంలో 470 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 పార్టులు ఉన్నవి అని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను పాటిస్తూ, గౌరవిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత పౌరులందరి మీదా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.వి.రమణ, భారతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణుప్రసాద్,జనార్ధన్, అమ్మయ్య చౌదరి,బాలన్న తదితరులు పాల్గొన్నారు.



# ముజీబ్‌కు సేవారత్న పురస్కారం

## జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అందజేత

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని (ముజీబ్) 'సేవా రత్న పురస్కార్-2023' తో ఘనంగా సన్మానించారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం ప్రెసిడెంట్ ఎం. నారాయణ ముదిరాజ్, కార్యదర్శి డాక్టర్ మహ్మద్ అక్తర్ అలీ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. జస్టిస్ వామన్ రావు దేశ్ పాండే, జి.చంద్రయ్య , పీఎస్‌నారాయణ, ఏ.రాజశేఖర్ రెడ్డి, ఎం.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఫారూక్ అలీ ఖాన్, గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అమెరికా ఫౌండర్ జుబేదార్ అలీ ఖాన్, లయన్ ప్రేమ్ చంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సామాజిక సేవలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించిన ఇంత అమూల్యమైన బిరుదు అందించినందుకు తనపై సామాజిక సేవా పని భారం మరింత పెరిగిందని ముజీబ్‌అన్నారు. ఇది తన తల్లిదండ్రుల ఆశీర్వాదం కుటుంబ సభ్యులు, ఉద్యోగుల సహకారంతోనే సఫలమైందని, తనకి బిరుదు ఇచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.



# బోడుప్పల్ లో కొనసాగుతున్న కాంగ్రెస్ హవా

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి వజ్రేష్ యాదవ్.

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో 11వ వార్డు నుంచి భారీగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో చేరిన నాయకులు . కండువా కప్పి ఆహ్వానించిన వజ్రేష్ యాదవ్ .వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులకి ధన్యవాదాలు తెలియజేసారు. పార్టీ గెలుపే లక్ష్యం గా పని చేయాలని నాయకులకి సూచించారు.



# బిఆర్ఎస్ పార్టీలో యువకుల చేరిక

**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం, గౌడవెల్లి గ్రామాల నుండి పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మేడ్చల్ జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు విజయనందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరంగవరం గ్రామానికి చెందిన సుమారు 100 మంది యువకులు నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా గౌదవెల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని నమ్మి బీఆర్ఎస్ పార్టీలో అది చేరికలు జరుగుతున్నాయని మంత్రి మల్లారెడ్డి అన్నారు.



తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారని, మేడ్చల్ నియోజకవర్గం మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని మహేందర్ రెడ్డి ఆశ భవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మేడ్చల్ జిల్లా సర్పంచ్ ల పోరు అధ్యక్షులు విజయానంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బస్కర్ యాదవ్, మేడ్చల్ మండల దయానంద్ యాదవ్, మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్ రెడ్డి, డైరెక్టర్ అప్పల కృష్ణ, గౌడవెల్లీ గ్రామ శాఖ అధ్యక్లులు శ్రీనివాస్ రెడ్డి, మాజి సర్పంచ్ సురేందర్, ఎంపిటిసి ప్రకాష్, ఉప సర్పంచ్ నర్సింహా, నాయకులు జగన్ రెడ్డి, సింహాలు యాదవ్, భూపాల్ , అమర్, ప్రకాష్ రెడ్డి, బాలరాజు, నాగార్జున రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, స్వామి, సతీష్ గౌడ్, వద్ల శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం,
26 నవంబర్ 2023
హైదరాబాద్

# ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు

- బిఆర్ఎస్ పార్టీతోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు
- బీఆర్ఎస్ యువజన విభాగ అధ్యక్షుడు హారత్ రెడ్డి



**మేడ్చల్ ,విశాలభారతి:** సబ్బండ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించాలని మేడ్చల్ మండల యువజన విభాగం అధ్యక్షులు హరత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60 ఏళ్లుగా చేయలేని పనులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేసి చూపించామని ఇప్పుడు ఏదో వచ్చి అది చేస్తాం, ఇది చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు . కాంగ్రెస్ పాలించే రాష్ట్రాల్లో ఎక్కడైనా 2000 పింఛన్ ఇస్తున్నారా అని ప్రశ్నించారు. 24 గంటలు విద్యుత్ ఇస్తున్నారా అని సవాల్ విసిరారు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో అందుకు నిదర్శనమే ఇటీవల జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న పురస్కారాలు చూసి తెలుసుకోవాలని అన్నారు.. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే స్థితిలోకి చేరుకుందన్నారు. ఒకప్పుడు బీడు భూములతో, ఎండిన చెరువులతో వలస ప్రజలతో తెలంగాణ రాష్ట్రం అల్లాడిపోయేదని ..నేడు పచ్చని పంట పొలాలతో నిండుకుండల్లా చెరువులతో కళకళలాడుతున్న తెలంగాణను చూస్తున్నామని అన్నారు . రంగదాము చెరువు అత్యద్భుతంగా తీర్చిదిద్దుకున్నామని ఇంకా త్వరలోనే మిగతా పనులు కూడా పూర్తి చేసి అన్ని చెరువులను సుందరీకరణ చేస్తామన్నారు. మహిళలకు చిన్నారులకు ప్రత్యేకమైన పార్కులు గల్లీ గల్లీకి సిసి రోడ్లతో ఆదర్శ డివిజన్ గా మార్చబోతున్నామని అన్నారు. మళ్ళీ ఇదే అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా కేసీఆర్ నే ఉండాలన్నారు.



# బండారి లక్ష్మారెడ్డికి ఆర్ఎంపి పిఎంపి మద్దతు

- 300 మంది ఆర్ఎంపీ లతో చక్రపాణి ఆధ్వర్యంలో సమావేశం
- ఏకగ్రీవ తీర్మానం చేసిన ఆర్.ఎం.పి పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్

**ఉప్పల్, విశాలభారతి:** ఉప్పల్ నియోజకవర్గం ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లూరి చక్రపాణి ఆధ్వర్యంలో ఐడిఎ నాచారం స్వాగత్ ఫంక్షన్ హాల్ లో 300 మంది డాక్టర్లతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్తూ, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బంధువులకు, చుట్టూపక్కల వారికీ, స్నేహితులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్స్ అసోసియేషన్ వారు ఏకగ్రీవ తీర్మానం చేసి అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి . గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డాక్టర్లు బిక్షపతి, వెంకన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్. అనిల్ గౌడ్. సతీష్ గౌడ్ . రాము. రవి. సంజీవ. రాజు. చంద్రమౌళి లతో పాటు 300 మంది వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రామికులందరికి కాంగ్రెస్ అండగా ఉంటుంది

**వజ్రేష్ యాదవ్ సమక్షంలో ఆటో యూనియన్ పెయింటర్స్ యూనియన్ సభ్యుల చేరికలు**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో బోడుప్పల్ ఆటో యూనియన్. పెయింటర్స్ యూనియన్ సభ్యులు వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది కండువా కప్పి ఆహ్వానించిన వజ్రేష్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక సంవత్సరంకి 12000 ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటుంది అన్నారు.





# రాజ బొల్లారం తండాలో ఇంటింటి ప్రచారం

- జెడ్పిటిసి శైలజ విజయ నంద రెడ్డి
- అభివృద్ధిని చూసి అభ్యర్థికి ఓటేయండి
- ఎంపీటీసీ మాలోత్ అంకిత రవి నాయక్

**మేడ్చల్, విశాలభారతి:** గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని మేడ్చల్ మండల జడ్పిటిసి శైలజ విజయనంద రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కేసిఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేశారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కిందని. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రాగానే సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామని. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతో పాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి మల్లారెడ్డి ఇప్పటికే సొంత నిధులతో నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్లు వేయించారు, దేవాలయాలకు, మస్జీద్ లకు అన్ని మతాల వారికి ప్రార్ధన మందిరాలు కుల సంఘాలకు కుల భావనాలు కట్టించిన ఘనత ఏకైక నాయకుడు మల్లారెడ్డిని. ఈ నెల 30న వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి మల్లారెడ్డిని అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని ప్రచారంలో ప్రజలకు వివరించారు. శుక్రవారం రాజ్ బొల్లారం తండా గ్రామపంచాయతీలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి సిహెచ్ చామకూర మల్లారెడ్డికి మద్దతుగా ఇంటింటి తిరిగి బొట్టు వేసి కారు గుర్తుకు ఓటేసి అతి మెజారిటీతో గెలిపించాలని ప్రచారము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బిఆర్ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు రమాదేవి, శివాని సంతోష, గీతా, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రవీందర్ నాయక్, ఉప సర్పంచ్ భూక్య నరేష్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు మాలోత్ రవి నాయక్, వార్డ్ మెంబర్ మాలోత్ రీత పాండు నాయక్, గుగులో తో ప్రేమిల జగన్ నాయక్, మాలోతో సక్రు నాయక్, మాలోత్ పాండు నాయక్, కరంతోట్ దీపక్ నాయక్, మాజీ అధ్యక్షులు గుగులోతో చందర్ నాయక్, బూత్ కమిటీ మెంబర్స్ రాజేందర్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, సాయి కుమార్ నాయక్, సురేష్ నాయక్, రాజేందర్ నాయక్ గణేష్ నాయక్ కిషోర్ నాయక్ బాలరాజ్ నాయక్ గ్రామ నాయకులు గ్రామ మహిళలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఎన్‌లో చిరుదాన్యలపై సదస్సు







**దేశవ్యాప్తంగా 1300 ప్రతినిధుల హాజరు పలుఅంశాలపై చర్చ**

**సికింద్రాబాద్,విశాలభారతి:** చిరుదాన్యాల వినియోగం పెరిగితేనే ప్రకృతితో పాటు మానవాళికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఉంటుందని నీతి ఆయోగ్ సీనియర్ సలహాదారు నీలం పటేల్ అన్నారు. శనివారం తార్నాక లోని జాతీయ పోషకాహార సంస్థలో సెమినర్ హాల్లో న్యూట్రిషన్ సొసైటీ ఇఫ్ ఇండియా ఆధ్వర్యంలో ' ఆరోగ్యానికి పోషకాహారం' (న్యూట్రీ సిరియల్స్ ఫర్ వన్ హెల్త్) అన్న అంశం పై రెండు రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక జాతీయ సదస్సుకు మొదటి రోజు ఆమె కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పూరతన కాలం నాటి ఆహారపదార్థాలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుందన్నారు. నేడు రసాయనాలతో కలిసి వస్తున్న వాటి కంటే పోషక ధాన్యాల వినియోగం పెంచాలన్నారు. ప్రభుత్వం వీటి పై ప్రజల్లో అవగాహన పెంచడానికి అనేక రకాల కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అందులో భాగంగా చిరు ధాన్యాల వినియోగం పెరగాలని భారత ప్రభుత్వం 2018 సంవత్సరంను మిల్లెట్ ఇయర్‌గా ప్రకటించినట్లు తెలిపారు. వివిధ పరిశోధనల ఫలితాన్ని చూపుతూ భారత ప్రభుత్వం చిరు ధాన్యాల ఉపయోగాలు, వాటి వినియోగం పెరగలన్న ఆలోచనను యూఎన్ (అంతర్జాతీయ)ఏజెన్సీలకు తెలపడం వల్ల 2023ను చిరు ధాన్యాల అంతర్జాతీయ సంవత్సరం గా ప్రకటించారని వివరించారు.

పాఠశాలల్లో మధ్యాహ్నం బోజనాల్లో, ఐసీడిఎస్ నిర్వహించే అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పటికే చిరు ధాన్యాలతో చేసిన వాటిని అందిస్తున్నారని వివరించారు. అనంతరం అధిక ఉప్పు,చక్కెర కలిగిన పదార్థాలపై అధిక పన్ను విధించడం వల్ల దీర్ఘకాలిక వ్యాదులాంజ్ అరికట్టవచ్చా..? అన్న అంశంపై ఆసక్తికర చర్చ నిర్వహించారు. ఈ చర్చలో ఎర్నాకులం యూనివర్సిటీ అసోసియేట్ ప్రో.డా. రిజో ఎం జాన్, హైదరాబాద్ ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డా.సుబ్బారావు, న్యూస్ ఢిల్లీకి చెందిన ప్రో. అర్పిత ముఖర్జీ, డా. విలియం జొయ్ లు పలు సవాళ్ళను చర్చించారు. సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రల యూనివర్సిటీలకు చెందిన 1300 మంది డెలిగేట్స్, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు హాజరై పరిశోధన పత్రాలను సమర్పించారు. అనంతరం ఎన్ఐఎన్ ఆవరణంలో పలువురు విద్యార్థులు వారి వారి పరిశోధనల ఫలితాలను గోడ పత్రికల ద్వారా ప్రదర్శించారు. వివిధ స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత, ఎన్ఎస్ఐ కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఆవుల లక్ష్మయ్య డా. అనుర కూర్పడ్, డా.దయాకర్‌రావు డా. మహేశ్వర్ వివిధ రాష్ట్రల నుండి 1300 ప్రతినిధులు పాల్గొన్నారు.





# పటాన్ చెరులో పరుగులు పెడుతున్న ఏనుగు

- నీలం మధుకు ఆదరిస్తున్న అన్ని వర్గాల ప్రజలు
- జోరుగా సాగుతున్న బీఎస్పీ ర్యాలీలు, రోడ్డు షోలు
- నీలంకు ఘన స్వాగతం పలికిన బండల గూడ ప్రజలు

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రచారంలో ఏనుగు పరుగులు పెడుతోంది. బీఎస్పీ అభ్యర్థి నీలం మధుకు అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారు. ప్రచారానికి మంచి స్పందన వస్తోంది. గ్రామ గ్రామాన, గల్లి గల్లీలో నీలం మధు ర్యాలీలు, రోడ్డు షోలు జోరుగా సాగుతున్నాయి. ప్రధాన పార్టీలకు దీటుగా బీఎస్పీ ప్రచారం హోరెత్తుతోంది. అడుగు అడుగున నీలం మధుకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. తనదైన శైలిలో నీలం మధు ముదిరాజ్ ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఎస్పీ కార్యకర్తలు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, ప్రజా ప్రతినిధులు నీలం మధుకు మద్దతుగా ప్రచారం చేస్తూ గెలుపుకు కృషి చేస్తున్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మండలగుడాలో నీలం మధు ముదిరాజ్ రోడ్ షో నిర్వహించారు. యువత, మహిళలు, ప్రజలు భారీ ఎత్తున్న పాల్గొన్నారు. అమీన్ పూర్ మండలం ఐలాపురం, ఐలాపురం తండా, నర్రేగూడెంలో బీఎస్పీ ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన నీలం మధు అన్న పది భరోసాలతో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధితో పాటు నియోజకవర్గాన్ని దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతా అని అన్నారు. ఈ నెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఇంటి బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి పార్టీ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, నీలం మధు ముదిరాజ్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# బిసివై రోడ్ షో, కార్నర్ మీటింగ్ ను విజయవంతం చేయండి

**మేడ్చల్,విశాలభారతి:** భారత చైతన్య యువజన పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ ప్రజలందరికీ ఐ.టీ పార్క్ వెంకట్ గా నేను మీకందరికీ సుపరిచితున్నే గత పది సంవత్సరాల నుంచి విద్యావేత్తగా, సామాజిక ఉద్యమకారునిగా, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ గా, అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షునిగా అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ రాష్ట్రమంతా ప్రజలను నిత్యం చైతన్యం చేస్తు ఉన్నాను. భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సమాజం పట్ల నాకున్న బాధ్యతను గుర్తించి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు అవకాశం కల్పించడం జరిగింది. మేడ్చల్ ప్రజలందరూ ఓట్లు వేసి నాకు ఎమ్మెల్యేగా సేవ చేయడానికి అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నానని అందులో భాగంగానే రేపు ఉదయం 9 గంటలకు మేడ్చల్ పట్టణంలో జరిగే బి.సి.వై పార్టీ రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్



నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని అనుక్షణం తపన పడుతూ అనేక కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రజలను చైతన్యం చేస్తున్న భారత చైతన్య యోజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పాల్గొంటున్నారు. కాబట్టి మేడ్చల్ ప్రజలు బి.సి.వై పార్టీ కార్యకర్తలు మరియు రామచంద్ర యాదవ్ అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.వై పార్టీ రాష్ట్ర నాయకులు అంజి యాదవ్, వెంకట్ కుమార్ , సాయిముదిరాజ్, నితీష్ రెడ్డి, పాషా , సరస్వతి పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు..

### జనాలకు డబ్బులు పంచుతూ

## పోలీసులకు పట్టుబడ్డ బిజెపి నాయకుడు

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి రోడ్ షో నిర్వహిస్తున్న సందర్భంగా డబీర్ పూర్ గ్రామ బిజెపి నాయకుడు రోడ్ షోలో భాగంగా జన సమీకరణ చేసి రోడ్ షో అనంతరం జనాలకు డబ్బులు పంపిణీ చేస్తుండగా ఎస్ఓటి పోలీసులు అతని పట్టుకొని అతని దగ్గర నుండి 28 వేల రూపాయల నగదును సీజ్ చేసి మేడ్చల్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ బిజెపి పార్టీ అంటే సిద్ధాంతాలు కట్టుబడి ఉంటుందని ఒక రూపాయి కూడా ఖర్చుపెట్టదని గొప్పలు చెప్పుకునే పెద్ద మనుషులు జన సమీకరణ కోసం డబ్బులు పంచడం సిగ్గుచేటని అన్నారు.



# బలరాజ్ గౌడ్ కి సన్మానం

**మేడిపల్లి,విశాలభారతి:** హరిహరపుత్ర సేవాసమితి ఆధ్వర్యంలో బాలరాజు గౌడ్ ను ఘనంగా సన్మానించారు.మహా పాదయాత్రతో శబరిమల వెళ్లి వచ్చిన సందర్భంగా బాలరాజు గౌడ్ ని సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బింరెడ్డి నవీన్ రెడ్డి హాజరై సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాస్కరరెడ్డి, శ్యామ్,రమేష్,హరి,జంగారెడ్డి,గోపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి.
- కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి.

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ బి.ఆర్.ఏస్ అభ్యర్థి చమకూర మల్లారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు.మల్లారెడ్డి గెలుపే లక్ష్యంగా 25వ డివిజన్ పరిదిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొన్నారు.



# గీత కార్మికులకు బీమా,ధీమా కల్పించిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్

### ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలో కుత్బుల్లాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధితోపాటు కులవృత్తులను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గౌడ కులస్తులకు ఐదు లక్షల ప్రమాద భీమాను ఏర్పాటుచేసి వారి జీవితాలకు ధీమాను కల్పించిన నాయకుడు సీఎం కేసీఆర్ న్నారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధిని కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం సలహాదారులు నల్లా లింగం గౌడ్, కూన శ్రీరాములు గౌడ్, మద్దెల జయరాజు గౌడ్, కూన సుధాకర్ గౌడ్, అధ్యక్షులు కూన రాజకుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు మద్దెల గణేష్ గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్, బాసుపల్లి వ్యాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాసుపల్లి సందీప్ గౌడ్, కూన శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి కూన ఆంజనేయులు గౌడ్ లతొ పాటు కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘం సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.